# స్కూల్ పాండమిక్ EBT (P-EBT) గురించి తరచుగా అడిగే ప్రశ్నలు

2022-2023 విద్యా సంవత్సరానికి (*మార్చి 31, 2023)*

---

**ప్ర1: చైల్డ్‌కేర్ P-EBT అంటే ఏమిటి?**
జ: కోవిడ్-19 మహమ్మారి సమయంలో 5 సంవత్సరాలలోపు పిల్లలతో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడానికి ఇది ఫెడరల్ ప్రభుత్వంచే ఆమోదించబడిన తాత్కాలిక ఆహార ప్రయోజనం.

---

**ప్ర2: చైల్డ్‌కేర్ P-EBT ప్రయోజనాలకు ఎవరు అర్హులు?**
జ: ఆరు సంవత్సరాల కంటే తక్కువ ఉండే పిల్లలు ఉండి 3SquaresVT ప్రయోజనాలను పొందే వెర్మోంట్ కుటుంబాలు 2022 సెప్టెంబర్ నుంచి 2023 మే 11 వరకు ప్రతి నెలా అర్హులైన కుటుంబాలకు చైల్డ్ కేర్ P-EBT ప్రయోజనాలను జారీ చేస్తారు. ఫెడరల్ ప్రజారోగ్య అత్యవసర గడువు ముగియడంతో చైల్డ్ కేర్ P-EBT ప్రయోజనాలు మే 11తో ముగుస్తాయి.

---

**ప్ర3: చైల్డ్‌కేర్ P-EBT ప్రయోజనం ఎంత ఉంటుంది?**
జ: చైల్డ్ కేర్ P-EBT ప్రయోజనం సెప్టెంబర్ 2022 - జనవరి 2023 వరకు ప్రతి బిడ్డకు నెలకు 34.79 డాలర్లుగా ఉంటుంది. ఫిబ్రవరి- మే 11 కొరకు రేటు ఇంకా లెక్కించలేదు. ప్రయోజనాలు నెలమధ్యలో ముగియడం వల్ల మే చైల్డ్‌కేర్ రేటు ప్రో రేటెడ్‌గా ఉంటుంది.

---

**ప్ర4: సమ్మర్ చైల్డ్‌కేర్ P-EBT బెనిఫిట్ ఉంటుందా?**
జ: ఫెడరల్ ప్రజారోగ్య అత్యవసరత మే 11తో ముగియనుండటంతో సమ్మర్ చైల్డ్ కేర్ P-EBT బెనిఫిట్ ఉండదు. ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి ముగిసినప్పుడు వెర్మాంట్ సమ్మర్ చైల్డ్ కేర్ P-EBT ప్రయోజనాన్ని జారీ చేయడానికి ఫెడరల్ చట్టం అనుమతించదు.

---

**ప్ర5: చైల్డ్‌కేర్ P-EBT ప్రయోజనాలు ఎప్పుడు జారీ చేయబడతాయి?**
జ: మొదటి రౌండ్ ప్రయోజనాలు (సెప్టెంబర్ 2022- జనవరి 2023) ఏప్రిల్ 2023 చివరిలో జారీ చేయబడతాయి. P-EBT పిల్లల ప్రయోజనానికి అర్హులైన పిల్లలు సెప్టెంబర్ నుండి జనవరి వరకు ప్రతి నెలా 3SquaresVT ప్రయోజనాలను పొందిన ప్రతి నెలా ఒక చెల్లింపును అందుకుంటారు.

ఫిబ్రవరి- మే 11 కొరకు ప్రయోజనాలు ఆగస్టు చివరిలో జారీ చేయడానికి ప్లాన్ చేయబడ్డాయి.

---

**ప్ర6. నా కుటుంబానికి అర్హత ఉందో లేదో నేను ఎలా కనుగొనగలను?**
జ: పైన పేర్కొన్న ప్రమాణాల ఆధారంగా మీ బిడ్డ అర్హులా కాదా అని ఎకనామిక్ సర్వీసెస్ డివిజన్ (ESD) నిర్ణయిస్తుంది. మీరు అర్హులు అయితే, మీరు ప్రయోజనాన్ని ఎలా మరియు ఎప్పుడు పొందుతారనేది వివరిస్తూ ESD నుంచి ఒక లేఖను అందుకుంటారు.

---

**ప్ర7: మేము అర్హులైతే, ఈ ప్రయోజనాలను మేము ఎలా పొందుతాము?**
జ: మీ 3SquaresVT ప్రయోజనాల కోసం మీ ఇంటికి జారీ చేసిన EBT కార్డుపై చైల్డ్ కేర్ P-EBT ప్రయోజనాలను జారీ చేస్తారు.

---

**ప్ర8: నా బిడ్డ సంరక్షణ రెండు కుటుంబాల మధ్య విభజించబడింది. ఎవరు ప్రయోజనాన్ని పొందుతారు?**
జ: ESD ద్వారా 3SQuarsVT ఇంటి పెద్దగా జాబితా చేయబడ్డ వయోజనులకు ఈ ప్రయోజనం పంపించబడుతుంది.

---

**ప్ర9: ఈ ప్రయోజనంతో నేను ఏమి కొనుగోలు చేయగలను?**
జ: USDA వెబ్‌సైట్‌పై అర్హత కలిగిన ఆహార పదార్థాల జాబితాను చూడండి.

---

**ప్ర10: నేను నా EBT కార్డ్‌ని ఎక్కడ ఉపయోగించగలను?**
జ: 3SquaresVT ఆమోదించే ఏదైనా ప్రదేశం వద్ద ఆహారం కొనుగోలు చేయడానికి మీరు దీనిని ఉపయోగించవచ్చు. ఇందులో కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్‌లు, కన్వీనియన్స్ స్టోర్‌లు మరియు వెర్మోంట్‌లోని అనేక రైతు మార్కెట్లు ఉన్నాయి. DCF యొక్క EBT వెబ్ పేజీపై మరింత తెలుసుకోండి.

---

**ప్ర11: నాకు చైల్డ్‌కేర్‌లో పిల్లలు లేరు. నేను ఈ ప్రయోజనం పొందగలనా?**
జ: అవును. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉండి మరియు 3SquaresVT అందుకుంటున్న పిల్లలు అందరూ అర్హులు.

---

**ప్ర12: నాకు ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఉన్నారు. వారు చైల్డ్‌కేర్ P-EBT ప్రయోజనాల కొరకు అర్హులా?**
జ: లేదు. 3SquaresVT అందుకుంటున్న మరియు ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉండే పిల్లలకు మాత్రమే ప్రయోజనం లభ్యమవుతుంది. స్కూలు వయస్సు పిల్లల కొరకు లభ్యమయ్యే ప్రయోజనాల గురించి మరింత సమాచారం కొరకు దయచేసి స్కూలు P-EBT FAQలను చూడండి.

---

**ప్ర13: నాకు ఈ ప్రయోజనం అవసరం లేకపోతే ఏమిటి?**
జ: పాల్గొనడం స్వచ్ఛందంగా ఉంటుంది. మీరు పాల్గొనరాదని ఎంచుకున్నట్లయితే, మీ 3SquaresVT EBT కార్డుపై జారీ చేసిన అదనపు ప్రయోజనాలను ఉపయోగించవద్దు.

---

**ప్ర14: P-EBT ప్రయోజనాలు ఖర్చు చేయకపోతే గడువు ముగుస్తుందా?**
జ: అవును. కార్డ్‌ని 274 రోజులలోపు ఉపయోగించకుంటే P-EBT ప్రయోజనాల గడువు ముగుస్తుంది.

---

**ప్ర15: నాకు మరిన్ని ప్రశ్నలు ఉన్నాయి. నేను ఎక్కడ మరింత తెలుసుకోవచ్చు?**
జ: మరింత సమాచారం కోసం https://dcf.vermont.gov/esd/P-EBT కి వెళ్లండి లేదా 1-800-479-6151, ఎంపిక 7కు కాల్ చేయండి.

VERMONT
AGENCY OF HUMAN SERVICES
DEPARTMENT FOR CHILDREN & FAMILIES

VERMONT
AGENCY OF EDUCATION